# సీతా బిరాట్టి

## 1

'బిరాట్టునూ, బిరాట్టియూ" అని పురాణం చెప్పే నరహరి శాస్త్రి పురాణం మొదలెటాడు.

అడియన్నులో వున్న ఒకామెకి అర్థంగాలేదు.

అంటే యెవరు శాస్త్రిగారూ? నాకర్థంగాలేదు సులభ శైలిలో చెప్పరా? చివరివరసలో వున్న శ్రోతసరోజినమ్మ నిలబడి అడిగింది.

తలెత్తిచూశాడు పురాణం శాస్త్రుర్లు కొత్తముఖంకంటబడింది. వ్యాసపీఠంమీద అనాడు చెప్పబోయె, రామాయణ గ్రంథం, అనాడు చెప్పబోయె సర్గ దగ్గర విప్పబడివున్నది. శాస్త్రిగారు బొద్దుగా ఉంటాడు పసిమిసనాతన మతస్థునివేషం. లావుపాటి జంధ్యం బంగారంతో చుట్టబడినరుద్రాక్షల తావళంకొలికి పూస పెద్దదిఅయన వక్కగా చిన్నిపీట దానిమీద శ్రీరామపట్టాభిషేక పఠం దానిముందు అందమైనయిత్తడిపళ్లెం. దానిలోదీపారాధనా ఊదొత్తులు వెలుగుతూ పరిమళంతో గూడినపొగ వదులుతున్నాయి అప్పుడేకొంతమంది, పళ్లెంలో దక్షిణవేసేశారు,

కూచోమ్మా నించోక్కర్లేదు అన్నాడు శాస్త్రిగారు.

విరాట్పురుషుడనేపదం వినేవుంటారు మీరంతా అలాగే మూలాధారను, పరమేశ్వరిని, విరాట్ రూపిణి అంటారు. అంటే అంతటానిండివుండి, జీవశక్తిని, నిలబెట్టి కాపాడుతూ వుండే తల్లి అని అర్థం సీతాబిరాట్టి అంటే శ్రీ రామప్రభువు అర్థాంగి, పట్టమహిషి నామరామాయణం శుద్ధబ్రహ్మపరాత్పర

రామ్ అని మొదలౌతుంది. అంటే విరాట్స్వరూపమే రామ ప్రభువు అని విరాట్ అనేది రూపాంతరం చెంది బిరాట్ అయింది విఠలకలేక బి అన్నారు బిరాట్, బిరాట్టీ అన్నారు విష్ణు అనలేక విర్థ, విఠల రుకుమాబాయీ అన్నారు. హరియె విఠలుడు రుకుమాబాయి బిరాట్టియె. అలాగే విరాట్‌కి మరో పేరు అవినాశి యెన్ని ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా, యెన్నియుద్ధాలు జరిగినా, జీవరాశి నశించదు. కొద్దిగా మిగిలివుండి, మళ్లా వృద్ధిజెందుతుంది. మనం పరిపాలనలో మగ్గుతున్నప్పుడు, కాటకం, క్షామం, అంటువ్యాధులు, అతివృష్టి అనావృష్టి వంటి వాటిగ్గూడా గురౌతు, ముప్పైకోట్ల జనాభావరకూ తగ్గిపోయి నాము కానినేడు, వైద్యం అభివృద్ధిజెంది, రవాణాసౌకర్యం హెచ్చి యెనభై కోట్లవరకూ వృద్ధిజెందామంటున్నారు. నవ్వకుండా చెప్తున్నాడు.

చాదస్తంగా వివరిస్తాడు శాస్త్రి, ముక్కస్యముక్కర్థం చెపితేచాలదూ. అనుకున్నాడు రామయ్య పెద్దకాపు.

మీదేముఁడు నీలంగా యెందుకుంటాడు? అని ఒక తెల్లి ఉపాధ్యాయుడు నన్ను అడిగితే, సర్వవ్యాపి అని చెప్పటానికి అలానీలిదేహంగలవానిగా దేవుని చూపుతారని ఒక్క ముక్కలోనే చెప్పలేదూ? అనుకున్నాడు అయినా పురాణం శ్రద్ధగానే విన్నాడా వృద్ధుడు.

## 2

సీతాబిరాట్టికి వోట్లువేయించగల స్తోమతవున్నది అంగబలం అర్థబలమే ఆస్తోమతకికారణం మనిషి నిండైన విగ్ర

హం పసిమి లావుపాటుగా చేతులు కబంధ హస్తాల్లే పవర్‌ఫుల్,

భర్త దాశరధి, అశక్తుడూ అసమర్థుడూ కాగానే, సంసారం నిర్వహించే పగ్గాలు సీతాబిరాట్టి చేతిలోకొచ్చాయి. చదువుచిన్నదే అయినా రాజకీయ ధురంధర, బలంగా దృఢంగా వున్నది గనక నోరూ చెయ్యీ జాడిస్తూ, నిర్వహణా బంధువులనాకట్టుకురావటం అవలీలనాచేస్తున్నది కుటుంబసభ్యులనందరినీ ఒక్క తాటిమీదనడిపిస్తున్నది.

అట్టి సీతాబిరాట్టి కడుపు పంట, తల్లిని పోలివుండి వెరవనేది యెరుగక, బిరాట్టి పవర్‌ఫుల్ అని తెలిసీగూడా, తన ప్రైవేట్‌లైఫ్ తానే చూసుకుంటూ శాసన సభత్వం వెలిగిస్తున్నాడు మరీరాజకీయాలతో తలదిమ్మెక్కకుండా, పార్టీప్రతిష్ఠం చేయటం నిర్మాణ కార్యక్రమం సభ్యులను చేర్పించటా చేయటంలో వేళకితిండీ అమరదు అమరినా కోల్డ్‌ఫుడ్ రుచీపచీపుండదు రిలాక్సుకావాలని, రిలీఫ్ కోసం గృహస్థు అయినాడు. అది అతని ప్రైవేట్ సెక్టర్ స్త్రీయిచ్చే మధురానుభూతిని నెమరువేసుకుంటూ తిరుగుతాడు స్త్రీయిచ్చే లలితమైన ప్రేమను ఆమె చర్యలను తలుచుకుంటూ పార్టీకోసం శ్రమిస్తాడు సిగ్గుపడుట గల్గి, భయము గల్గిచాలభక్తిగలిగి, నయము ప్రియము గలిగి నలనాథు చిత్తంబు, అంటే ప్రజలచేయెన్నుకొనబడిన పానినువసు. సీతతనకువశము చేసికొనియె. అన్నట్లుంటుంది గృహిణి.

.ఆ సీతాబిరాట్టికి, తనకొడుకు, సంఘవిరుద్ధమైనవమతే కాక, పార్టీవిరుద్ధమైన పనులు చేస్తున్నాడని గట్టివార్తలే అందాయి.

కుడిభుజమంటి పార్టీవర్కర్ రెచ్చగొట్టాడు బిరాట్టిని.

మీరే పార్టీల్రూప్, మేడమ్! చర్యతీసుకునే అధికారం మీచేతులలోవున్నది. మీఅబ్బాయిని పార్టీనించి బహిష్కరించే వీలున్నది. తిట్టచు తప్పుపట్టచ్చు ఇతరపార్టీవారితో చేతులు కలిసి నన్ను దింపేయాలనీ, నాపార్టీని కూలదోయాలనీ చూస్తున్నాడనచ్చు వెన్నుపోటుపొడవాలని చూస్తున్నవనచ్చు అధికారం వాడుకోరూ!

బిరాట్టికి ఆవేశం వస్తున్నది, బుసలు కొడుతున్నదని గమనించిన మరో, పార్టీసభ్యుడు, యికనికి చంచాగిరీ బాగా చేతనౌను, అన్నాడు,

మీదత్తాత్రేయ పుత్రుడు, మరోపార్టీవర్కర్ను లైఫ్ పార్ట్నర్గా తెచ్చుకోటమేగాక, ఆమేవేపు వారందరికీ హెల్ప్ఫుల్గా ఉంటున్నాడు, వారి కనీసకోర్కెలు, నిమిషాలమీద తీర్చటమేగాక, వారుడిమాండ్ చేసేవి అసాధ్యమని తెలిసిగూడా ట్రైచేస్తున్నాడు మేడమ్, ఏకంతపార్టీని చీల్చాలని ఆలోచిస్తున్నాడు, మరికొంతమంది సభ్యులను చేర్చాలనీ చేర్చగలడు మేడమ్, చాలిపొయ్యేవున్నది గదూ, నవ్వుతూతీయాగా మాట్లాడు, ప్రెసిడెంట్పును తయారుచేసేగాం తెమ్మ కోరికలు కోరమనచ్చు. తానుచేర్చిన వారి సంఖ్యపెరిగి బలగంఛేక్షణానే తానువారికి లీడర్నీ, ప్రెసిడెంటునూ అనచ్చు. అపుడు చేయగలిగిందేమీ

ఉండదు మేడమ్ ఇవుడే అరికట్టండి, చీలకుండా వేయాలి. పార్టీ అన్నతరవాత చీలికలువస్తాయి, మహామహ పార్టిల్లోనే చీలికలు పుట్టినై. ఇవుడేమేల్కొండి. వవర్ వాడుకుని అధిపత్యం నిలబెట్టుకోవాలి. అని పురెక్కించాడు, అగ్నిలో అజ్యంపోసి నట్టు అమె అవేశాన్ని రెట్టింపుచేశాడు.

ఆమె సామాన్యురాలుగాదు, బిరాట్టిగదూ. మందువని చేసినట్టు ఆశ్రితుల మాటలూ. నెరాలూ తైరూ వనిచేసినై.

దత్తాత్రేయ పుత్రుడు యింటికివచ్చాడు అందగానే వింటున్నాడాలేదా అనన్నాగమనించకుండా హెచ్చరించింది.

నీకుమరో పార్టీ పెట్టుకునే అధికారం లేదు అపార్టీని నడ వటమూ నీవల్లగాదు, తీయని మాటలువిని మోసపోవోకు అన్ని రకాల మనస్వభావం గల వారినీ పార్టీలో చేర్చాకు మరో పార్టీ సభ్యులకు చనవీయద్దు వారడిగేవి చేయిక్కర్లేదు పార్టీకివిరుద్ధ మైనవనులు చేస్తున్నావనీ, పార్టీచీలదీయాలని చూస్తున్నావని నీమీద పితూరీలు లేస్తుకులేవు త్వరగా మేలుకో తుచేలు కాలాక అకులువట్టుకునేవు ఫండున్న కోశం నాఅధీనంలోనే ఉన్నది నీ చిత్తమొచ్చినట్టు తీసి నీ స్వంతానికి వాడుకోటం పార్టీకి విరుద్ధం పార్టీకోసమే ఫండ్సు తీయాలి పార్టీకోసమే ఫండ్సు పోగుచేశాము కర్కశంగా ఉన్నాయా హెచ్చరింపులు.

రామ రావణయుద్ధం వవర్ కోసమే రావణుడు నేనే లంకాధివతిని అంటాడు.

నేను యెన్నికలలో నిలబడి యెలెక్టై అధిపతినయాను. నువ్వు నా ప్రతినిధివే అంటాడు రాముడు.

బాలెట్స్‌తో పోరాడక రావణుడు బుల్లెట్స్ ఉపయోగించి నేలకొరిగాడు న్యూయెక్విప్ మెంట్స్ యేవీ అతనికి.

నిలబడినవ్వుతూ చూస్తూ విన్నాడు దత్తాత్రేయ

కాని, బిరాట్టి అమ్మా! పార్టీకి యెక్కుగా ఫండ్స్ యిచ్చించినేనే, నేనాపేస్తే కోశం సన్నగిల్లుతుంది నువ్వు సమర్థులుగానివాళ్ళను నమ్ముతూ. వారుపోసే తైరుతాగి పార్టీమనీవారికందజేస్తున్నావు అని భోజనంచేయకుండానే వెళ్ళిపోయాడు.

యెన్నికలలో పాల్గొనకుండానే మహాత్మా పవర్‌పుల్ అయినాడు చూస్తే పవర్లోనూలేడు పవరే ఆయన గుప్పెట్లో వున్నది,

అటువంటి విషయం బిరాట్టికి తెలియదు. దత్తయేమన్నాడో గూడా సరిగా అర్థం చేసుకోలేదు.

తనపతనానికి కారకుడౌతున్నాడని తలచింది బిరాట్టి యెమర్జనీ పెట్టింది. కొత్తగాచేరిన సభ్యులను తీసేయండి. నాకు తెలియకుండా, నాఅనుమతీ లేనిదీ నాపార్టీలోకెవరినీ చేర్చరాదు. అని డిక్రీయిచ్చింది.

మథనపడింది బిరాట్టి పాలసముద్రం మథించి అమృతం తీసినట్టు గొప్పఐడియా తీసింది. అమృతం తన పక్షంవారికి పంచింది.

దత్తాని పోకంటకని పెట్టివుండండి పార్టీనుండి విడిపోనీ యద్దు సాయవదద్దు వాడి ఆలోచనలు అరికట్టాలి.

లొంగివస్తాడనుకున్నది హాసరెస్తువేళానను కున్నాది బిరాట్టి.

3

ప్లావ్పు పనిచేయలేదు. తన పక్షమూ సన్నగిల్లుతున్న దని చూసింది పార్టీసభ్యులూ తగ్గిపోయారు, చేయిజారిపోయే దత్తాని పవర్‌లేకుండా డబ్బులేకుండా, అందకుండా చేయాలని సభ డిజాల్యుచేసింది బిరాట్టిదాంతో దత్తా మళ్లా యెన్నికలలో పాల్గొని నిలబడాల్సిందే చాలాకావాలి వీలుంటే అవినీతి, పక్ష పాతం, కేస్టిజమ్, స్వంతానికి ప్రభుత్వవాహనం వాడుకున్నా డన, భూచౌర్యం చేసే వారికి సాయపడ్డాడని నేరాలుమోపి. ఆరేళ్లు యెన్నికలలో పాల్గొనే వీలులేండా చేయాలని ఆలోచిం చింది. మంచి ధైర్యమిచ్చిందా ఆలోచన.

నా కార్యక్రమం పూర్తి చేసుకోకముందే అసెంబ్లీ రద్దు చేసిందే బిరాట్టి తల్లీ! పోనీ శాసనసభ లేకపోయినా, చట్టంలేక పోయినా, రక్షణలేకపోయినా, మద్దతులాగేసినా, ప్రభుత్వాన్ని గద్దెదింపినా: యెన్నికలంటూ రావాల్సిందేకదా! ఇదీమన మంచికే గెలవాలి బిరాట్టి తల్లికెంత ప్రజాదరణవున్నదీ! చారిష్మావున్నదీ! యీ మధ్యంతర యెన్నికలలో తేలిపో తుంది సీతాబిరాట్టి రాముని కడురాగలిగిందీ: అయోధ్యలో వుండు, అరణ్యాదాసం చేసివస్తాను అని రాముడు మంచి చెపితే వినకుండా మొండికేసి, తానూరావాల్సిందేనలి రాముని

వెంటబడివెళ్ళింది, కానీనష్టపోయి ఖైదీ అయింది. రాముడే విముక్తి కలిగించాల్సివచ్చింది. అయోధ్యకూ ఆమెనుతెచ్చాడు కాని చివరివరకూ అయోధ్యలో సింహాసనం మీదున్నది రాముడే సీతాబిరాట్టి వాల్మీకాశ్రమంలోనే వుండాల్సి వచ్చింది. అని నవ్వుకున్నాడు దత్తాయెన్నికల ప్రచారానికి ధట్టీ బిగించాడు.

పవర్ అనేది యెల్లప్పుడు ఒకరినే అంటి పెట్టుకునుండదు మనుషుల్ని మారుస్తుంది. ఇంద్రుడు పవర్‌కోల్పోయాడు, ఇంద్రాణీ గద్దెదిగింది. అదిగౌతముని శాపం.

లక్ష్మీకి అధిపతి కుబేరుడు అట్టివాడు దరిద్ర నారాయణుడైనాడు. ఇలా కథలు విన్నాము చూస్తున్నాము,

సీతాబిరాట్టి తల్లిగారికి పవర్లో వుండాలనేదే అభిలాష పవర్ నిలబెట్టుకోవాలని యేదోతంత్రం వస్తుంది నేను బిరాట్టి కొడుకునేగా మధ్యంతర యెన్నికంలో గెలిచితీరాలి పవర్‌లాక్కోవాల పార్టీ ఆధిపత్యం సంపాయించాలి. అనితీర్మానం చేసుకున్నాడు దత్తా.